# వైద్య నారాయణం



ఆరోగ్య సమాచార స్రవంతి | సంపుటి 1: సంచిక 5 | చీఫ్ పేట్రన్ డా. పి.నారాయణ


# సరికొత్త పంథాకి 'నారాయణ' శ్రీకారం



నారాయణ - ఈనాడు సంస్థల అధ్వర్యంలో ఏర్పాటైన హెల్త్ ఎగ్జిబిషన్‌ను ప్రారంభిస్తున్న డీఎంహెచ్‌వో డా॥ సుధాకర్, చిత్రంలో మెడికల్ సూపరింటెండెంట్ డా॥ పి.నరసింహారెడ్డి, ఏజీఎం బాస్కర్‌రెడ్డి

నారాయణ - ఈనాడు సంస్థల అధ్వర్యంలో నెల్లూరులో మొదటిసారిగా హెల్త్ ఎగ్జిబిషన్ జరిగింది. జిల్లాలోని నేక ప్రముఖ హాస్పిటళ్లు ఈ ఎగ్జిబిషన్ లో స్టాళ్లను నిర్వహించాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొని ఎగ్జిబిషన్ ప్రారంభించిన జిల్లా వైద్య శాఖాధికారి డా॥ సుధాకర్ మాట్లాడారు. ఒక సరికొత్త పంథాకి శ్రీకారం చుట్టిన నారాయణ - ఈనాడు సంస్థలను అభినందించారు జిల్లాలో ఉన్న వైద్య సౌకర్యాల గురించి ప్రజలకు అవగాహన కల్గించేందుకు ఈ ఎగ్జిబిషన్ ఎంతో దోహదపడుతుందని అన్నారు. నారాయణ ఆసుపత్రి మెడికల్

## హెల్త్ ఎగ్జిబిషన్‌తో అవగాహన

సూపరింటెండెంట్ డా॥ నరసింహారెడ్డి మాట్లాడుతూ మహానగరాలకు దీటైన వైద్య సౌకర్యాలు నారాయణ ఆసుపత్రిలో అందుబాటులో ఉన్నాయని, ఆయా విభాగాల గురించి, ఆధునిక పరికరాల గురించి ప్రజలకు తెలియచేసేందుకు ఇదో చక్కటి అవకాశమని అన్నారు. నారాయణ సూపర్ స్పెషాలిటీ



ఎగ్జిబిషన్ ముఖద్వారం

హాస్పిటల్ మెడికల్ అడ్మినిస్ట్రేటర్ డా॥ సుబ్బారావు మాట్లాడుతూ ఈ ఎగ్జిబిషన్‌లో

-మిగతా 5వ పేజీలో

## దెయ్యం, పూనకం మూఢనమ్మకాలు

దెయ్యం పట్టడం, పూనకం అనేది మూఢనమ్మకమని నారాయణ హాస్పిటల్ న్యూరాలజీ అసోసియేట్ ప్రొఫెసర్ డా॥ సంపత్ కుమార్ అన్నారు ఆదివారం నగరంలోని IMA హాల్ లో జరిగిన PMP



నారాయణ మెడికల్ సూపరింటెండెంట్ డా॥ నరసింహారెడ్డిని జ్ఞాపికతో సత్కరిస్తున్న రాష్ట్ర పీఎంపీ సభ్యులు. అంతరచిత్రంలో ప్రసంగిస్తున్న డా॥ ఎస్.ఎస్ సంపత్‌కుమార్

అసోసియేషన్ రాష్ట్ర సదస్సులో మూర్ఛవ్యాధి పక్షవాతంపై అవగాహన సదస్సు జరిగింది. ఈ సదస్సులో ముఖ్య అతిథిగా పాల్గొన్న నారాయణ హాస్పిటల్ మెడికల్ సూపరింటెండెంట్ డా॥ నరసింహా రెడ్డి మాట్లాడుతూ సమాజ శ్రేయస్సుకు PMPలు చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. గ్రామీణ ప్రాంతాలలో ప్రజలకు అత్యవసర

-మిగతా 5వ పేజీలో



ఆరోగ్య సంపద

నారాయణ దంత వైద్యశాల

అద్భుత పథకం

ఆయుష్మాన్ భవ



కంటిచూపును పోగొట్టే గ్లకోమా

అమ్మవారు సోకితే డాక్టరు దగ్గరకు వెళ్లాలా?

డిసెంబరు 2013 | ఎడిటర్- ఫయాజ్ | వెల అమూల్యం

# ఆరోగ్య సంపద

# నారాయణ దంత వైద్యశాల



నెల్లూరు నగరానికి ఆరోగ్య రంగంలో ఒక గొప్ప సంపదగా విలసిల్లుతోంది నారాయణ దంత వైద్య కళాశాల. నెల్లూరు నగరంతో పాటు జిల్లాలోని అన్ని ప్రాంతాలకు, చుట్టుపక్కల వున్న మూడు జిల్లాలకు సేవలందిస్తోంది. 2001వ సంవత్సరంలో స్థాపించబడిన ఈ కళాశాల 2006లో ప్రభుత్వ గుర్తింపును పొందింది. బి.డి.ఎస్ కోర్సుతో కనీసం 100 మంది వైద్య విద్యార్థులకు శిక్షణనిస్తోంది. అలాగే 2009లో ఎం.డి.ఎస్ గుర్తింపును సాధించి 41మంది పి.జి. వైద్య విద్యార్థులను వైద్య శిఖామణులుగా తీర్చిదిద్దుతోంది. 9 స్పెషాలిటీ విభాగాలతో విలసిల్లుతోంది. 80 మంది స్పెషలిస్టు డాక్టర్ల బృందం, 321 డెంటల్ ఛైర్లు, 9 విభాగాలు ప్రత్యేక విభాగం కలిగి పదేళ్లకు పైగా నెల్లూరు, ప్రకాశం, కడప, చిత్తూరు జిల్లాలకు దంత వైద్యంలో అధునాతన వైద్యసేవలను అందిస్తోంది. 9 రకాల సేవలను ఈ జిల్లాల వారికి అందిస్తోంది. (1) కట్టుడు పళ్ల విభాగం (2) వ్యాధి నిర్ధారణ విభాగం (3) శస్త్రచికిత్స (4) పిప్పిపళ్ల విభాగం (5) చిన్న పిల్లల దంత చికిత్స (6) ఎత్తుపళ్ల దంత చికిత్స (7) చిగుళ్ల వ్యాధుల విభాగం (8) ఓరల్ ప్యాథాలజి (9) పబ్లిక్ హెల్త్ ఆఫ్ డెంటిస్ట్రీ.

### అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం

ఇంప్లాంట్స్ - దంతాలను కట్టుటకు, లేజర్ ట్రీట్‌మెంట్స్ - (ఎ) చిగుళ్ల వ్యాధులకు (బి) టీత్ వైటెనింగ్, డిజిటల్ ఓ.పి.జి - ముఖ దవడలలోని గడ్డలను కనుగొనడానికి, ఎండో మైక్రోస్కోప్ - రూట్‌కెనాల్ ట్రీట్‌మెంట్స్‌లో ఉపయోగించే అధునాతన పరికరాలు, రోటరీ ఎండోడాంటిక్స్ - అధునాతన పరికరాలు ఉన్నాయి.

### చిన్న పిల్లలకు ప్రత్యేక దంత వైద్యసేవలు

దవడ హెచ్చుతగ్గులను, చాలాకాలంగా నోరు తెరచుకోలేని వారికి, ప్రమాదవశాత్తు విరిగిన ముఖ దవడ ఎముకలను శస్త్రచికిత్స ద్వారా సరిచేయుట. గ్రహణశూల, గ్రహణ మొర్రి వారికి ప్రత్యేక శస్త్ర చికిత్సల ద్వారా బాగు చేస్తారు.

### నారాయణలో 12వ వార్షికోత్సవ రాయితీ సేవలివి..


**ఉచితంగా..** ఓపి కార్డు, పిప్పి పంటికి సిమెంటు పెట్టడం, గార పళ్లను శుద్ధి చేయటం (స్కేలింగ్). కదిలిన, పుచ్చిన పళ్లను పీకడం. **50శాతం రాయితీతో...** రూట్ కెనాల్ ద్వారా బాగు చేయటం, చిన్నపిల్లలకు సంబంధించిన అన్ని దంత వైద్యసేవలు, చిగుళ్ల వ్యాధులకు సంబంధించిన అన్ని వైద్యసేవలు లభించును.



ఇక్కడే పంటి పరీక్షలు

# అద్భుత పథకం 'ఆయుష్మాన్‌భవ'

## ఏడాది పాటు నిరంతర వైద్యసేవలు - వ్యాధి నిరోధక టీకాలు




నారాయణ వైద్యశాలలోని చిన్న పిల్లల విభాగం అందిస్తోన్న అద్భుత పథకం ఆయుష్మాన్‌భవ.ఈ పథకం కింద **కేవలం 234రూపాయలు చెల్లిస్తే చాలు ఏడాదిపాటు అద్భుతమైన సేవలను పొందవచ్చు.** బిడ్డ పుట్టినప్పటినుంచి ఏడాది వరకు ఎంతో విలువైన కాలం. ఆరోగ్యపరంగా చాలా ముఖ్యమైంది. ఈ కాలంలో వ్యాధి నిరోధక టీకాలు, తల్లిపాల సరఫరా, ఇతర ఆహారపు అలవాట్లతో పాటు ఆరోగ్యాన్ని చక్కగా పరిరక్షిస్తే అదే తల్లిదండ్రులుగా మీరిచ్చే నిండు నూరేళ్ల బహుమతి. మొదటి ఏడాదిలో 1నుంచి 6వారాలకు ,10వారాలకు ,14వారాలకు ,9నెలలకు అన్ని రకాల వ్యాధి నిరోధక టీకాలు ఉచితంగా లభిస్తాయి. నిపుణులైన డాక్టర్ల వైద్య సలహాలు, చికిత్స పొందవచ్చు. ఏడాది కాలంలో ఒకసారి స్కానింగ్, రక్తశాతం పరీక్ష, ఛాతి ఎక్స్‌రే, మల, మూత్ర పరీక్షలు వ్యాధి తీవ్రతతో వైద్యశాలలో చేరితే డాక్టర్, నర్సింగ్, బెడ్ చార్జీలు (జనరల్ వార్డు)లతో పాటు వెయ్యి రూపాయల ఖరీదు చేసే వైద్య పరీక్షలు ఉచితంగా లభిస్తాయి. ఇంటెన్సివ్ కేర్ (ఎన్ఐసీయూ, పీఐసీయూ) యూనిట్‌లో కూడా రాయితీ ఉంది.

# కంటి చూపును పోగొట్టే గ్లకోమా

గ్లకోమా (నీటికాసుల వ్యాధి/ నీటిశుక్లం) అంటే కంటిలో నీటి వత్తిడి పెరగడం వల్ల ఆప్టిక్ నర్వు (కంటి నరం) దెబ్బతినడం వలన చూపు కోల్పోవడం. శుక్లం అంటే క్యాటరాక్ట్, దీనికి పూర్తి వైద్యం ద్వారా చూపు పొందవచ్చు కానీ నీటి శుక్లం వల్ల పోయిన చూపు తిరిగి పొందలేం.

ఎవరికి గ్లకోమా వచ్చే అవకాశం ఉంది అంటే 40 ఏళ్ల వయస్సు పైబడిన వారికి, షుగర్ వ్యాధితో బాధపడేవారికి, ఇంట్లో ఎవరికైనా గ్లకోమా ఉంటే ఆ కుటుంబ సభ్యులకు వచ్చే అవకాశం ఉంటుంది. స్టెరాయిడ్ మందులు ఎక్కువగా వాడినా కూడా వచ్చే అవకాశం ఉంది.

దీనిని ఎలా నివారించవచ్చు అంటే పొగతాగకపోవడం, మద్యం సేవించకపోవడం, ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవటం, శరీర బరువును నియంత్రించడం. ముఖ్యంగా 40 ఏళ్ల వయస్సు పైబడిన వారు తరచుగా నేత్రపరీక్షలు చేయించుకోవడం ద్వారా దీనిని మొదటిదశలోనే కనుగొని నియంత్రించవచ్చు.




డా॥ జి.చంద్రశేఖర్
ప్రొఫెసర్, ఆప్తమాలజి

వ్యాధి లక్షణాలు : దీనికి మొదట దశలో ఎటువంటి వ్యాధి లక్షణాలుండవు. అందువల్ల కనుగొనడంలో ఆలస్యమయి చూపు కోల్పోయే అవకాశం ఉంటుంది.

నిర్ధారణ : కంటి వత్తిడి ఐ.ఓ.పి పరీక్ష, గోనియోస్కోపి, విజువల్ ఫీల్డ్ పరీక్ష, ఆప్తల్‌మోస్కోపి, ఫాకీమెట్రీ, ఓ.సి.టి మొదలగు పరీక్షల ద్వారా దీనిని కనుగొనవచ్చు.

వ్యాధి దశను బట్టి కంటి మందుల ద్వారా, కంటి లేజర్ ద్వారా, కంటి ఆపరేషన్ల ద్వారా దీనికి పూర్తి చికిత్స చేయవచ్చు. ఏమాత్రం ఆలస్యమైన కంటి చూపు పోయే అవకాశం ఉంటుంది.

భారతదేశంలో క్యాటరాక్ట్ తరువాత గ్లకోమా వల్ల అంధులయ్యే వారి సంఖ్య రోజురోజుకి పెరుగుతోంది. సరైన సమయంలో గుర్తించి సరైన వైద్యం చేయడంవల్ల ఈ వ్యాధి నుంచి అంధత్వం రాకుండా నిర్మూలించవచ్చు.

# మొలలు - అపోహలు, నిజాలు, నూతన చికిత్సలు



డా॥ శ్రీరామ్ సతీష్
అసోసియేట్ ప్రొఫెసర్, జనరల్ సర్జరీ

మొలలు అనేవి ప్రపంచవ్యాప్తంగా తరచూ చాలామందిని బాధించేవ్యాధి. ఈ వ్యాధి పురాతన కాలం నుంచి మానవజాతిని వేధిస్తుంది. ఇంతవరకు ఈ వ్యాధికి ఎన్ని చికిత్సలు కనిపెట్టినా ఆపరేషన్ తరువాత వ్యాధిగ్రస్తులు తీవ్రమైన నొప్పితో బాధపడుతూ ఉండేవారు. కానీ కొత్తగా కనిపెట్టిన Haemorrhoidectomy (గన్ ఆపరేషన్) వ్యాధిగ్రస్తుల పాలిట వరంగా మారింది ఈ పద్ధతి ద్వారా ఆపరేషన్ చేసిన వారికి ఆపరేషన్ తర్వాత ఏ విధమైన నొప్పి కలుగదు.



మొలల శస్త్రచికిత్సకు ఉపయోగించే పరికరం

మొలలు అనేవి మలద్వారంలో సాధారణంగా అందరికి ఉంటాయి. దీర్ఘకాలం మలబద్ధకం, మలవిసర్జనప్పుడు ఎక్కువగా ముక్కడం వలన మొలలు రక్తంతో నిండి వాచి వ్యాధిని కలుగచేస్తాయి. ఈ వ్యాధి వలన రోగికి మలవిసర్జన సమయంలో మలద్వారం ద్వారా రక్తం పడడం, లేదా తీవ్రమైన నొప్పికలగడం జరుగుతుంది. ఈ వ్యాధి వయస్సుతో సంబంధం లేకుండా ఆడ, మగ అందరికి వస్తుంది. ఈ వ్యాధి గ్రస్తులు వైద్యుని వద్దకు వెళ్లడానికి సిగ్గుపడి తమలో తామే బాధపడుతూ ఉంటారు. మొలలు అనే వ్యాధిని సాధారణంగా రెండు రకాలుగా విభజించవచ్చు మలద్వారంలో వుండే Dentate line పైన వుండే వాటిని Internal Haemorrhoids అంటారు. Dentate line కింద వుండే వాటిని External Haemorrhoids అంటారు.

## తెలుసుకుందాం

Internal Haemorrhoids మళ్లీ నాలుగు గ్రేడ్లు ఉంటాయి. గ్రేడ్ 1, 2 మొలలకు ఆపరేషన్ లేకుండా మందులు, ఆహార , జీవన విధానాల మార్పుతో వ్యాధిని నయం చేయవచ్చు. గ్రేడ్ 3, 4 మొలలకు తప్పనిసరిగా ఆపరేషన్ చేయవలసి వస్తుంది.

మన దేశంలో చాలా మంది ప్రజలు ముఖ్యంగా గ్రామాలలో నివసించే ప్రజలు కరెంటు స్తంభాలమీద, గోడలమీద, బస్సులలో అంటించిన నోటీసులు చూసి నాటు వైద్యుని వద్ద మొలలకు చికిత్స పొందుతున్నారు. ఈ నాటు చికిత్సల వలన చాలామందికి తీవ్రమైన ఇబ్బందులు కలుగుతున్నాయి. ముఖ్యంగా మలద్వారం దగ్గర చీము పట్టి తీవ్రమైన అనారోగ్యానికి గురికావడం, మల విసర్జనపై పట్టు కోల్పోయి రోగికి తెలియకుండానే మలవిసర్జన అవుతుంది.

సాధారణంగా మొలలకు చేసే శస్త్రచికిత్సలను రెండు రకాలుగా విభజించవచ్చు అవి ఓపన్ ఆపరేషన్, గన్ ఆపరేషన్. ఓపన్ ఆపరేషన్ లో శస్త్రచికిత్స మొత్తం Dentate line కింద జరుగుతుంది. మొలలుతోపాటు కొంచెం మామూలు చర్మం కూడా తీసివేయవలసి వస్తుంది. ఇందువలన రోగికి ఆపరేషన్ తర్వాత తీవ్రమైన నొప్పి కలుగుతుంది. ఇందుకోసం రోగి హైపవర్ నొప్పి మందులు వాడవలసి వస్తుంది. ఇందు మూలంగా రోగి ఎక్కువ రోజులు ఆసుపత్రిలో ఉండడం , ఇంటి దగ్గర ఎక్కువ రోజులు విశ్రాంతి తీసుకోవాల్సి ఉంటుంది. కొత్తగా వచ్చిన గన్ ఆపరేషన్ లో శస్త్రచికిత్స మొత్తం Dentate line పైన జరగడం వలన ఆపరేషన్ తరువాత రోగికి ఏవిధమైన నొప్పి కలుగదు. రోగిని 24 గంటలలోనే ఆసుపత్రి నుంచి డిశ్చార్జ్ చేయవచ్చు. మన నారాయణ హాస్పిటల్‌లో డాక్టర్ శ్రీరాంసతీష్ ఇప్పటి వరకు గత ఐదేళ్లలో 300 కు పైగా గన్ ఆపరేషన్‌లు ఏవిధమైన ఇబ్బందులు లేకుండా విజయవంతంగా నిర్వహించారు.

# పిత్తాశయంలో రాళ్ల సమస్య

మనిషి శరీరంలో పిత్తాశయం జీర్ణక్రియలో ఒక ముఖ్యమైన భాగం. కాలేయం తయారు చేసిన రసాలను పిత్తాశయం నిలువ వుంచి ఆహారం తిన్న సమయంలో చిన్న పేగులోనికి ప్రవేశింపచేసి కొవ్వుపదార్థాలను జీర్ణించుకోవడానికి సహాయపడుతుంది.

పిత్తాశయంలో నిలువ ఉన్న ఈ రసాలు కొంతమందిలో రాళ్లుగా ఏర్పడవచ్చు. ఈ పరిస్థితిని కొలిలితియాసిస్ (Cholelithiasis) అని అంటారు. ఈ విధంగా ఏర్పడిన రాళ్లు ఎక్కువ శాతం మనుషులలో ఏ విధమైన సమస్యలు కలిగించకున్నా కొంత మందిలో తీవ్రమైన ఆరోగ్య సమస్యలను సృష్టిస్తాయి. ఈ సమస్యలు సాధారణ కడుపునొప్పి నుంచి పిత్తాశయం వాపు లేదా ఇన్‌ఫెక్షన్ కు దారితీయవచ్చు. ముఖ్యంగా అధిక బరువున్న మధ్యవయస్సు ఆడవారిలో ఈ రకమైన సమస్య అధికంగా కలుగుతుంది. కొన్ని సందర్భాలలో ఈ పిత్తాశయంలోని రాళ్లు పిత్తవాహికను (bileduct) కాని క్లోమ వాహికకు (Pancreaticduct) గాని అడ్డు పడి తీవ్రమైన కామెర్లు లేదా క్లోమ గ్రంధి వాపు (Pancreatitis) నకు కారణం కావచ్చు. ఈ పరిణామాలు కొన్ని సార్లు ప్రాణాంతకం కావచ్చు. అందువల్ల ఈ సమస్యను అందరు గుర్తెరిగి తరచు కడుపునొప్పితో బాధపడేవారు ముఖ్యంగా అధిక బరువు ఉన్న స్త్రీలు డాక్టరును సంప్రదించి తగు పరీక్షలు (అల్ట్రాసౌండ్) చేయించుకోవాలి. పిత్తాశయంలో రాళ్లు ఉండి సమస్యలు ఉన్న వారు (నొప్పి, అజీర్తి, కామెర్లు) సరియైన సమయంలో ఆపరేషన్ చేసుకున్న ఎడల పైన తెలపబడిన తీవ్ర ఆరోగ్య సమస్యల నుంచి శాశ్వత పరిష్కారం పొందవచ్చు. ఈ శస్త్ర చికిత్స అతి సులభంగా లాప్రోస్కోపి పద్ధతి ద్వారా నారాయణ ఆసుపత్రి లోని జీర్ణాశయ శస్త్రచికిత్స విభాగం (Surgical Gastroenterology) లో చేసుకోవచ్చు.



డా॥ [illegible]
ప్రొఫెసర్, సర్జికల్ గ్యాస్ట్రో



వైఎస్సార్ జిల్లా రాయచోటిలో ఇటీవల నారాయణ ఆసుపత్రి నిర్వహించిన ఆరోగ్యశ్రీ వైద్యశిబిరాన్ని ప్రారంభిస్తున్న ఆరోగ్యశ్రీ సీఈవో ధనుంజయరెడ్డి. చిత్రంలో ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి



వైద్య నారాయణం' పత్రికతో ఆరోగ్యశ్రీ సీఈవో ధనుంజయరెడ్డి



నారాయణ - ఈనాడు సంస్థలు నిర్వహించిన హెల్త్ ఎగ్జిబిషన్‌లో 'వైద్యనారాయణం' పత్రికను తిలకిస్తున్న డీఎంహెచ్‌వో డా॥ సుధాకర్, ఏజీఎం భాస్కర్‌రెడ్డి, ఈనాడు మేనేజర్ ప్రభాకర్

# విరిగిన దవడ ఎముకకు ప్లాస్టిక్ సర్జరీ



డా॥ జి. అమర్ రఘునారాయణ్
ప్రొఫెసర్, ప్లాస్టిక్ సర్జరీ



ఆపరేషన్‌కు ముందు...

సుమారు 38 ఏళ్ల వయస్సు గల మహిళ ప్రమాదానికి గురై ఎడమ వైపు దవడ ఎముక వక్కలై నవన కండరాలు ఊడి వేలాడుతూ ముఖాన్ని గుర్తించలేని విధంగా మారింది. నారాయణ ఆసుపత్రి లోని ప్లాస్టిక్ సర్జరీ విభాగంలో చేరింది. నారాయణా ఆసుపత్రి లో ప్లాస్టిక్ సర్జన్ డా॥ అమర్ రఘునారాయణ తగిన పరీక్షలు నిర్వహించారు . అరుదైన కాస్మెటిక్ సర్జరీని నిర్వహించారు. దవడ ఎముకలోని వక్కను యథాస్థానానికి సరిచేశారు.దవడ ఎముకను, లోపలి నరాలు, రక్తనాళాలను సరిదిద్దారు. చెంప కండరాలను కూడా ఒకేసారి తీర్చిదిద్దారు.

ఇప్పుడు ఆ మహిళను ముఖాకృతిలో గాని, దవడ ఎముక, నరాలు, రక్తనాళాల పనితీరులో ఎటువంటి ఇబ్బంది లేకుండా కోల్కొని డిశ్చార్జ్ అయినారు. డా॥ అమర్ రఘునారాయణ నారాయణ ఆసుపత్రిలో పదేళ్ల నుంచి పనిచేస్తున్నారు. వెయ్యికిపైగా ప్లాస్టిక్ సర్జరీలను ఆరోగ్యశ్రీ ద్వారా ఉచితంగా చేశారు. ఈ ఘనత నారాయణ ఆసుపత్రిదే.



ఆపరేషన్‌కు తర్వాత...



ఆపరేషన్ జరుగుతున్నప్పుడు...

# శస్త్ర విజయాలు

## వైవిధ్య గర్భధారణ తొలగింపు ఆపరేషన్



డా॥ ఎం. లలిత
ప్రొఫెసర్, గైనకాలజీ

25 ఏళ్ల వయస్సు కలిగిన ఒక మహిళ ఒక బిడ్డను కలిగి ఉంది.నాలుగుసార్లు గర్భస్రావం జరిగి 5వసారి గర్భధారణ వహించింది. పొత్తికడుపు నొప్పితో బాధపడుతూ నారాయణ ఆసుపత్రి లోని గర్భకోశ, ప్రసూతి వ్యాధుల విభాగంలో చేరింది. ఆమెకు రక్తపరీక్షలు, స్కానింగ్ తోపాటు అవసరమైన అన్నిపరీక్షలు నిర్వహించారు. అమె వైవిధ్య మైన గర్భధారణతో ఉన్నట్లు నిర్ధారించారు. ఏక కాలంలో గర్భాశయంలో ,గర్భాశయానికి వెలుపల కుడివైపున గల అండంలో కూడా గర్భస్థ పిండాలు ఉండటాన్ని వైవిధ్య గర్భము అంటారు.ఈ రెండు గర్భస్థ పిండాలను ఎదగనివ్వడం వలన తల్లికి ప్రాణ ప్రమాదం. కాబట్టి గర్భాశయానికి వెలుపల ఉన్న అండకోశ గర్భస్థ పిండాన్ని అధునాతన లాప్రోస్కోపి సర్జరీ ద్వారా తొలగించారు.దీంతో గర్భాశయంలో ఉన్న గర్భస్థ పిండం ఎదుగుదలకు మార్గం సుగమమైంది.ఈ రకమైన వైవిధ్య గర్భధారణ ముప్తై వేల మంది స్త్రీలలో ఒకరికి మాత్రమే జరిగే అవకాశముంది.

గర్భాశయంలో ఉండే పిండానికి ఎటువంటి ప్రమాదం జరగకుండా, ఎంతో నైపుణ్యంతో అండకోశంలో గల పిండాన్ని తొలగించారు. ఈ లాప్రోస్కోపి ఆపరేషను డాక్టరు నిర్వహించి నారాయణ ఆసుపత్రి అనిత విజయ వంతంగా ఘనతను చాటారు.



ఆపరేషన్ చేసి తొలగించిన భాగం

# వైద్య ఆచార్య



| | |
|---|---|
| పేరు | : యాదాటి వేణుగోపాల శర్మ |
| స్వస్థలం | : కడప |
| ఎంబిబిఎస్ | : కర్నూలు వైద్య కళాశాల, కర్నూలు. |
| ఎం.డి | :ఎస్. వి వైద్య కళాశాల, తిరుపతి |
| డీసీహెచ్ | : ఎస్. వి వైద్య కళాశాల, తిరుపతి |
| అసిస్టెంట్ ప్రొఫెసర్ | :కాకతీయ వైద్య కళాశాల, వరంగల్. కర్నూలు వైద్య కళాశాల, కర్నూలు . |
| హెచ్.ఓ.డి | : ప్రభుత్వ వైద్య కళాశాల, అనంతపూర్.,రిమ్స్ కడప. శాంతి రామ్ వైద్య కళాశాల, నంద్యాల |
| ప్రత్యేకతలు | : న్యూఢిల్లీలోని దీనదయాళ్ ఉపాధ్యాయ ఆస్పత్రిలో సీఎస్ఎస్ఎం పథకంలో శిక్షణ, హైదరాబాదులోని నాకోలో హెచ్ఐవీ, ఎయిడ్స్ నివారణ పథకంలో శిక్షణ. |
| సభ్యత్వం | : ఇండియన్ పీడియాట్రిక్స్ అసోసియేషన్ |
| ఆసక్తి | : సోషల్ పీడియాట్రిక్స్ |
| ఎగ్జామినర్ | : ఆర్.జి.యు.హెచ్.ఎస్ బెంగళూరు., ఎంజీఆర్ యు.హెచ్.ఎస్ చెన్నై, ఎన్టీఆర్ యు.హెచ్.ఎస్ విజయవాడ. |

# ముక్కలైన కాలు బాగైంది



నేను హైస్కూలు టీచర్ని సాయంత్రం షైపాడు నుంచి నెల్లూరు వస్తుండగా సామరాజుపల్లి వద్ద కుక్కలు అడ్డం వచ్చాయి. కిందపడ్డాను.మోకాలి కింద బాగా వాసి రెండు ఎముకలు ముక్కలుగా విరిగాయి. చర్మం కాలినట్లు అయి నీటి బొబ్బల్లాగా వచ్చాయి. తమ్ముడి సాయంతో నారాయణ ఆస్పత్రికి వెళ్లాను. మరుసటిరోజు డా. శివప్రసాద్, డా. శ్రీనివాసులు దాదాపు 5గంటలపాటు ఆపరేషన్ చేశారు. అది సక్సెస్ అయింది. ఆ తర్వాత కూడా చాలా బాగా చూశారు. డాక్టర్లే కాకుండా ఏజీఎం భాస్కర్‌రెడ్డి నిత్యం వచ్చి చూసేవారు. నా కాలు బాగా వచ్చింది. నేను వేరే చోటికి వెళ్లకపోవడమే మంచిదనిపించింది. ఇప్పటివరకు ఎలాంటి ఇబ్బంది లేదు.

## స్పందన

- పోలయ్య., తెలుగు పండిట్,
గంగపట్నం హైస్కూలు.

## ఆస్తమా వ్యాధిగ్రస్తులు చలికాలంలో ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి

ఆస్తమా (ఉబ్బసం)అనే వ్యాధి అన్ని వయస్సుల వాళ్లలో కనిపిస్తుంది. వారిలో కొందరు చలికాలంలో ఎక్కువగా ఇబ్బంది పడుతుంటారు. ఆస్తమా అనే వ్యాధి ఊపిరితిత్తులలోని గాలి గొట్టాలకు వస్తుంది (ఎయిర్‌వే డిసీజ్). గాలిపైపులు కొన్ని ఎలర్జన్స్ వలన మూసుకొనిపోతాయి. అలర్జన్స్ ఏవైనా కావచ్చు. అవి పోలెన్ లేక, చల్లగాలి, బలమైన వాసనలు, పొగ మొదలగు వాటి వలన వ్యాధి కలుగుతుంది. దగ్గు, ఆయాసం, పిల్లికూతలు మొదలగునవి వ్యాధి లక్షణాలు. చలికాలంలో చల్లగాలి వలన, లేక కొన్ని రకాల చెట్లు వదిలే పోలెన్ వలన కొంతమంది వ్యాధిగ్రస్తులకు లక్షణాలు ఎక్కువైతాయి. ముఖ్యంగా ఆస్తమాకు (పీక్ ఎక్స్పిరేటరీ ఫ్లో మీటర్) అనే చిన్న పరికరాన్ని ఉపయోగించుట వలన ఆస్తమా అటాక్ ఎప్పుడు వస్తుందో ముందుగానే తెలుసుకోవచ్చు. ఎప్పుడైతే పీఈఎఫ్ఎంలో లంగ్-వాల్యూమ్ తగ్గుతుందో వెంటనే పేషెంట్ తను వాడే పీల్చే మందుల డోస్ ఎక్కువ చేసుకోవాలి. లేకుంటే తనను చూసే డాక్టరు దగ్గరకు వెళ్లాలి.

పెద్ద వయసు ఉన్న ఆస్తమపేషెంట్లు వ్యాక్సయిన్స్ చేయించుకుంటే మంచిది. ప్రతి సంవత్సరం, ఫ్లూ వ్యాక్సయిన్. ప్రతి 5 సంవత్సరాలకు న్యూమోకోకల్ వ్యాక్సయిన్ వేసుకుంటే మంచిది.

డా. ఎస్.సునీల్‌కుమార్
పల్మనాలజిస్ట్

# నారాయణ వైద్యశాలలోని విభాగాలు



నారాయణ వైద్యశాలలో ఏ వ్యాధికైనా చికిత్స చేసేందుకు ఒక విభాగం ఉంది. ఇక్కడ నిపుణులైన వైద్యులు ఉన్నారు. ఆయా విభాగాల వివరాలివి.

| | |
|---|---|
| పడకలు : 1,280 | ప్రత్యేక విభాగాలు : 22 |
| ఇంటెన్సివ్ కేర్ పడకలు : 200 | ఆపరేషన్ థియేటర్లు : 23 |

బ్లడ్ బ్యాంకు, 24 గంటల ఎమర్జెన్సీ,
ఐసీయూ ఆన్ వీల్స్ అంబులెన్స్, స్పెషల్, డీలక్స్ రూములు
దేశంలోనే ప్రఖ్యాతి గాంచిన క్యాష్‌లెస్ ఇన్సూరెన్స్ సదుపాయాలు

## స్పెషాలిటీలు

1) సాధారణ వ్యాధులు 2) శస్త్ర చికిత్సలు 3) కీళ్లు, ఎముకల చికిత్స 4) అత్యవసర చికిత్స 5) కాన్పులు మరియు గర్భకోశ వ్యాధులు 6) చిన్నపిల్లల వ్యాధులు 7) కంటి వ్యాధులు 8) శ్వాసకోశ వ్యాధులు 9) చెవి, ముక్కు, గొంతు వ్యాధులు 10) చర్మ వ్యాధులు 11) మానసిక వ్యాధులు 12) దంత వ్యాధులు

## సంప్రదించవలసిన అధికారులు

| | |
|---|---|
| డాక్టర్ జి.సుబ్రహ్మణ్యం, (డైరెక్టర్), | 9491042922 |
| డాక్టర్ ఎస్. విజయకుమార్ (కో-ఆర్డినేటర్), | 9848549324 |
| డాక్టర్ పి. నరసింహారెడ్డి, (మెడికల్ సూపరింటెండెంట్), | 9440291048 |
| డాక్టర్ కె.ఎస్.వి.కె. సుబ్బారావు, (హాస్పిటల్ అడ్మినిస్ట్రేటర్), | 9491793547 |
| డాక్టర్ డి. రామ్మోహన్, (అడిషనల్ మెడికల్ సూపరింటెండెంట్), | 9490795836 |
| డాక్టర్ ఎస్. సతీష్ (అడిషనల్ మెడికల్ సూపరింటెండెంట్), | 9490166094 |
| సిహెచ్ భాస్కర్‌రెడ్డి (ఏ.జి.ఎం), | 9490166200 |

## సూపర్ స్పెషాలిటీలు

1) గుండె సంబంధిత వ్యాధులు 2) గుండె శస్త్రచికిత్సలు 3) మెదడు నరాల చికిత్సలు 4) మెదడు, వెన్నుముక శస్త్రచికిత్సలు 5) కిడ్నీ వ్యాధులు, 6) మూత్రనాళాలు, మూత్రకోశ శస్త్రచికిత్స 7) ఎండో క్రైనాలజి 8) ఉదరకోశ వ్యాధులు 9) ఉదరకోశ శస్త్రచికిత్సలు 10) ప్లాస్టిక్ సర్జరి